Estd. 1938
ఆంధ్రప్రభ
Journalism first!
గురువారం 12, ఏప్రిల్ 2018

# ఆదర్శప్రాయుడు ఫూలే



**జెఎన్ టియుకెలో..**

జ్యోతి రావులూలే 192 జయింతిని స్థానిక జెఎన్ టియుకెలో ఘనంగా నిర్వహించారు. మహాత్మగాకొనియాడబడిన పూలే చిత్రపటానికి అదికారులు పూలమాలలువేసి అంజలిఘటించారు. రెక్టార్ ప్రొ.కె. పూర్ణానందం ,రిటైర్డ్ ప్రొ. కనకారావు పాల్గొన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ వంటిగొప్ప వ్యక్తై జ్యోతిరావు పూలే నుంచి స్ఫూర్తి పొందారని, పూలే ముఖ్యంగా కులరహిత సమాజం మహిలా సాధికారిత సమానత్వం మొదలగు అంశాలపై పోరాడారన్నారు.

తూర్పు గోదావరి

వార్త
గురువారం 12, ఏప్రిల్ 2018
8 పేజీలు

# ఘనంగా ఫూలే 192వ జయంతి వేడుకలు



పూలే చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న జేఎన్‌టీయూ అధికారులు

కాకినాడ సిటీ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:

జేఎన్‌టీయూకే సమావేశమందిరంలో మహాత్మా జ్యోతిబాపూలే 192వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఫూలే చిత్రపటానికి జేఎన్‌టీయూ అధికారులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సభకు రెక్టార్ కె.పూర్ణానందం ముఖ్యఅతిథిగా పాల్గొనగా, ప్రత్యేక అతిథిగా రిటైర్డ్ ప్రొఫెసర్ డా.కవకారావు హాజరయ్యారు. రిజిస్ట్రార్ వీవీ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెక్టార్ మాట్లాడుడూ అంబేద్కర్ వంటి గొప్ప వ్యక్తి ఫూలే నుంచి స్ఫూర్తి పొందరాని, కులరహిత సమాజం, మహిళా సాధికారత, సమానత్వంకోసం పాటుపడిన వ్యక్తి పూలే అన్నారు. ఫూలే బుద్ధుడు, భక్త తుకారం, కబీర్‌దాస్, అబ్రహాం లింకన్, బెంజిమన్ ఫ్రాంక్లిన్ స్ఫూర్తితో భారతదేశంలోని మహారాష్ట్రలో సంతారా జిల్లాలో ఆడపిల్లల పాఠశాల ప్రారంభించారని, ఈ పాఠశాలలో ఫూలే సతీమణి సావిత్రీబాయి తొలి ఉపాధ్యాయినిగా పనిచేసి విద్యార్థులను తమ జీవితాలను మలచుకునేలా ఆలంబన కల్పించారన్నారు. ప్రత్యేకాతిధి మాట్లాడుతూ ఫూలే ఆదర్శాలను అవలంభించేలా భావితరాలను దారిచూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ కేవీ రమణ, డైరెక్టర్లు, ప్రోగ్రాం డైరెక్టర్లు, వైస్ ప్రిన్సిపాల్, వలు విభాగాల అధిపతులు, టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.